

విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షిస్తున్న డీఈవో రామారావు

## 'పది'లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

డీఈవో రామారావు

కొత్తగూడ, ఫిబ్రవరి 3 : పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు సూచించారు. మండలంలోని పొగుళ్లపల్లి జడ్పీహెచ్ఎస్‌ను ఆయన తనిఖీ చేశారు. రికార్డులు, వంటలను అనంతరం ఆయన మాట్లాడుతూ.. వార్షిక పరీక్షలకు 42 రోజుల సమయమే ఉందని, సమయాన్ని వృథా చేయకుండా పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు విష్ణువర్ధన్, సుమన్, ఉపాధ్యాయులు సుమన్, సుధాకర్, నర్సయ్య, రాజ్‌కుమార్, సాంబయ్య, జుమ్యాలాల్, రాణి, బేబి, కొమురయ్య, ఆనంద్, పుష్పనీల పాల్గొన్నారు.

## పనులను అడ్డుకోవద్దు : ఆర్డీవో అలివేలు

గూడూరు, ఫిబ్రవరి 3 : ఏకలవ్య మోడల్ పాఠశాల పనులను అడ్డుకోవద్దని ఆర్డీవో అలివేలు రైతులకు తెలిపారు. పాఠశాల నిర్మాణాన్ని రైతులు అడ్డుకుంటున్నారని తెలిసి శనివారం ఆర్డీవో అలివేలు, తహసీల్దార్ అశోక్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ కోమల, ఆర్ఐ మల్లయ్య, ఎస్సై ప్రవళ్లిక చంద్రుగూడెం గ్రామానికి వెళ్లారు. పనులను ఎందుకు ఆపుతున్నారని రైతులను ఆర్డీవో ప్రశ్నించగా.., తమ భూమిని ప్రభుత్వం తీసుకుని పాఠశాల నిర్మించేందుకు ప్రారంభిస్తున్నదని, కానీ, తాము భూమి ఇచ్చేందుకు సిద్ధంగా లేమన్నారు. తమకు భూమికి భూమి ఇదే గ్రామంలో ఇవ్వాలని వేడుకున్నారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ.. రైతులు సాగు చేస్తున్న భూమి ప్రభుత్వ భూమి అని, పాఠశాలకు నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియ, టెండర్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. పనులను అడ్డుకోవద్దన్నారు. సమస్య ఉంటే కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని కానీ, పనులను ఆపొద్దని సూచించారు. తాము కూడా మరోసారి కలెక్టర్‌కు విషయాన్ని వివరిస్తామని ఆర్డీవో తెలిపారు.

ఆర్డీవో అలివేలుకు గోడును విన్నవించుకుంటున్న బాధితులు

## మహిళలకు మగ్గం వర్క్‌పై ఉచిత శిక్షణ

పెద్దవంగర, ఫిబ్రవరి 3: లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దవంగర ఆధ్వర్యంలో మహిళలకు మగ్గం వర్క్‌పై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు ఏ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న, కోశాధికారి ఎం శ్రీనివాస్ శనివారం తెలిపారు. ఆసక్తి గల మహిళలు ఈ నెల 3 నుంచి 6 వరకు దరఖాస్తు చేసుకోవాలని, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, సభ్యుల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

# గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తాం

మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్



మహబూబాబాద్: కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్, ఫిబ్రవరి 3 : మ్యానిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా అమలు చేసి తీరుతుందని ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో 18 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే కాంగ్రెస్ పాలన ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, కౌన్సిలర్లు భూక్యా శ్రీను, పోతరాజు రాజు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

**ప్రమాదం కలుగకుండా చూడాలి**

పాఠశాలకు అతి సమీపంలో ఉన్న బావి వల్ల విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం కలుగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ డీఈ ఉపేందర్‌ను ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ ఆదేశించారు. శనివారం ఆయన మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డును సందర్శించారు. ఈ క్రమంలో పాఠశాల హెచ్ఎం హాల్యానాయక్ బావి వల్ల కలిగే ప్రమాదాన్ని ఎమ్మెల్యేకు వివరించారు. దీంతో వెంటనే ఆయన మున్సిపల్ డీఈ ఉపేందర్, ఏఈ సురేశ్‌ను పిలిపించి, బావి వల్ల విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం కలుగకుండా చూడాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణలోనే అంగన్‌వాడీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ ఎమ్మెల్యేను కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీ మైసయ్య, వాణి, కరుణాకర్ పాల్గొన్నారు.

**ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు**

ఇనుగుర్తి: కోమటిపల్లిలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కూరెల్లి సతీశ్, కేసముద్రం మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ అశోక్, గ్రామఅధ్యక్షుడు మల్లేశం తదితరులు ఉన్నారు.

## రైల్వే ఉద్యోగి ఆత్మహత్య

పాండు(ఫైల్)

కేసముద్రం, ఫిబ్రవరి 3 : రైలు కింద పడి రైల్వే ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని జమలాపురం గ్రామంలో శనివారం జరిగింది. జీఆర్పీ ఐవో రాజు కథనం ప్రకారం.. జమలాపురానికి చెందిన బరిగెల పాండు (42) రైల్వే ఉద్యోగం చేస్తున్నాడు. కొన్నిరోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న పాండు మనస్తాపంతో 422/8-10 కిలోమీటర్ రాయి వద్ద డౌన్‌లైన్‌లో వెళ్తున్న రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. పంచనామా చేసి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. పాండుకు భార్య సౌజన్య ఉన్నారు.

## రైలు నుంచి జారిపడి ఒకరి మృతి

డోర్నకల్, ఫిబ్రవరి3: రైలు నుంచి జారిపడి ఒకరు మృతి చెందిన ఘటన మహబూబాబాద్ -గుండ్రాతి మడుగు రైల్వే స్టేషన్ల మధ్య శనివారం జరిగింది. జీఆర్పీ ఎస్సై సురేశ్ కథనం ప్రకారం.. మహబూబాబాద్ - గుండ్రాతి మడుగు రైల్వే స్టేషన్ల మధ్య 443/11 కిలోమీటరు సుమారు 40 సంవత్సరాల వయస్సున్న వ్యక్తి రైలు నుంచి జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మహబూబాబాద్ రైల్వే స్టేషన్ మాస్టర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని ఖమ్మం అన్నం ఫౌండేషన్ ద్వారా ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుడు బ్లూ కలర్ షర్ట్, సిమెంట్ కలర్ పాయింట్ ధరించి ఉన్నాడు. వివరాలు తెలిసిన వారు డోర్నకల్ జీఆర్పీ పోలీసుల ఫోన్ నంబర్లకు (8712658600, 9494790619) సమాచారం ఇవ్వాలన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన సత్యవతి

సత్యవతి రాథోడ్ మనవరాలితో ముచ్చటిస్తున్న మాజీ సీఎం కేసీఆర్

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 3 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను శనివారం హైదరాబాద్‌లోని నివాసంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమె వచ్చిన తన మనవరాలు కియరా రాథోడ్‌ను కేసీఆర్ ఆశీర్వదించి సరదాగా ముచ్చటించారు.

## ప్రవీణ్‌పై బహిష్కరణ ఎత్తేయాలి..

బయ్యారం, ఫిబ్రవరి 2 : కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్‌పై బహిష్కరణ ఎత్తేయాలని మండల ప్రచార కార్యదర్శి మోహన్‌జీ అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గెలుపు కోసం కృషి చేసిన ప్రవీణ్‌కు ఎలాంటి షోకాజ్ నోటీసులు ఇవ్వకుండా బహిష్కరించడం సరికాదన్నారు. జిల్లా అధ్యక్షుడు భరత్‌చంద్రారెడ్డి ఈ విషయంలో పునరాలోచించాలన్నారు. అనంతరం ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ.. రాజకీయంగా ఎదుగుతున్న తనను కొందరు అణగదొక్కాలని చూస్తున్నారని తెలిపారు. ఇల్లెందు ఎమ్మెల్యే గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన తనను పార్టీ నుంచి బహిష్కరించడమేంటని ప్రశ్నించారు. మండల అధ్యక్షుడు ముసలయ్య తనపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బహిష్కరణను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే జిల్లా అధ్యక్షుడి తీరుకు నిరసనగా జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ చేస్తామన్నారు. పీసీసీకి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శైలజా రెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, శ్రీను, రాకేశ్, వెంకట్రామయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

మరిపెడ: ఎస్సారెస్పీ కాల్వను పరిశీలిస్తున్న విప్, ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

## హామీలన్నీ నెరవేరుస్తాం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

మరిపెడ, ఫిబ్రవరి 3 : ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వందరోజుల్లో అమలు చేస్తామని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రూనాయక్ అన్నారు. శనివారం ఆయన మండలంలోని ఎర్రర్ల గ్రామంలో పర్యటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంరూ.16లక్షలతో నిర్మించిన జీపీ భవనం, రూ.5లక్షలతో నిర్మించిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. మరో రూ.16 లక్షలతో నిర్మించనున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఎస్సారెస్పీ కాల్వల ద్వారా చివరి ఆయకట్టు వరకు నీళ్లందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం శ్రీసీతారామంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఓ యుగేంధర్ రెడ్డి, రఘువీరారెడ్డి, నూకల శ్రీరంగారెడ్డి, కేతి రెడ్డి భారతీసుధీర్‌రెడ్డి, షేక్‌అప్జల్, తాజొద్దీన్, అఫ్సర్, లక్ష్మీనారాయణ, మధుసూదన్, అనుషావెంకన్న, విజయ్ పాల్గొన్నారు.

**పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి**

డోర్నకల్ : పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ అన్నారు. శనివారం రాత్రి ఆయన డోర్నకల్ ఎస్టీ బాలురు వసతి గృహంలో 150 మంది విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం డోర్నకల్ మున్సిపాలిటీకి చెందిన 38 మంది పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు కాలా సుమీర్‌చంద్‌జైన్, నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేకు జర్నలిస్టుల వినతి**

కురవి: కురవి మండలంలో పలు పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, నిర్మాణాలకు సహకరించాలని కోరుతూ శనివారం మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రూనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలు : తహసీల్దార్

ఇనుగుర్తి, ఫిబ్రవరి 3: తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలని తహసీల్దార్ తోట సూర్యనారాయణ అన్నారు. మండలంలోని చిన్నముప్పారానికి చెందిన గుండ వెంకన్న, సాలమ్మ దంపతులకు ముగ్గురు కొడుకులు ఏకాంబ్రం, వెంకటేశ్, సతీశ్ ఉన్నారు. తల్లిదండ్రుల అస్థిని కొడుకులు లాక్కొని ఆ వృద్ధ తల్లిదండ్రులను ఇంటి నుంచి గెంట్టేశారు. దీంతో వారు తమ పొలంలో గుడిసె వేసుకొని ఉంటున్నారు. వారి గోసపై జనవరి 29న 'నమస్తే తెలంగాణ'లో కథనం ప్రచురితమైంది. మహబూబాబాద్ ఆర్డీవో అలివేలు స్పందించి సమగ్ర విచారణ చేయాలని ఎమ్మార్వో సూర్యనారాయణను ఆదేశించారు. ఎమ్మార్వో విచారణ చేసి వృద్ధ దంపతులు, కొడుకులకు కార్యాలయంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం కొడుకులు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ఉండడానికి చిన్నకుమారుడు సతీశ్ నివాసం ఏర్పాటు చేసి, వారి పేరుపై రెండు ఎకరాల భూమిని పట్టా చేయిస్తామని తెలిపారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOTS FOR SALE**

★WGL-HYD Highway కి Prime Locations లో DTCP Approved Plots కలవు. Site Visit కొరకు సంప్రదించండి. Call: 7095422395

NTW-000

**HOUSE FOR SALE**

★Prime Location, Near Water Tank, Nakkalagutta, Hanamkonda 427 Sq.yds. House for Sale, Cont: 9951635544, 8106263785.

NTW-000

**సెప్టిక్ ట్యాంక్ క్లీనర్**

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.

NTW-323107

**WANTED**

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.

NT-319429-All

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**CHANGE OF NAME**

I, MERUGU SUJATHA (New Name), prevously called KANUKUNTLA SHOBHARANI (Old Name), and Residing at H.No. 23-3-14, New Shayampet, Hanumakonda Dist-506001. TS, India, and solemnly Declare.

**CHANGE OF NAME**

★I, MOHAMMED KHAJA PASHA S/o MOHAMMED MAQBOOL AHMED of my minor Daughter name as SHAHESTHA ZABEEN have changed my daughter name to SHAISTA JABEEN R/o H.No. 14-6-91, Nizampura, Warangal T.S-506002.

NTW-000

★I, CHEETY SAI KRISHNA, R/o. 1-1-693, Bheemuni Dubba, Korurla Mandal, Jagityal-505 326, T.S. Changed My Name as CHEETI SAIKRISHNA, S/o. Cheeti Praveen Kumar.

NT-319693

★I, KUNDURU SWARUPA RANI, R/o. 2-11-62/4/1, Hanmanth Rao Nagar, Gopalpur, Vidyaranyapuri, Hanamkonda-506 009. Changed My Name as SARVA SWARUPA RANI, W/o. Kunduru Vijaya Bhasker Reddy.

NT-319692

**లోన్స్**

★SBI లో ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్తులకు శుభవార్త.. ఎటువంటి సమస్యలున్న Solve చేసి అన్ని రకాల లోన్స్ ఇప్పించబడును. సంప్రదించండి సెల్: 9493910808.

NTW-00

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

సమీక్షలో మాట్లాడుతున్న ఆనంద్‌కుమార్

## ప్రభుత్వానికి అండగా నిలవాలి

పెద్దవంగర, ఫిబ్రవరి 3: రాష్ట్రంలో పని చేసే ప్రభుత్వానికి అండగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఆనంద్‌కుమార్ సూచించారు. శనివారం మండల కేంద్రంలో పాస్టర్ ఈవీ థామస్ ఆధ్వర్యంలో నియోజకవర్గం స్థాయి పాస్టర్ ఫెలోషిప్ సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తుందన్నారు. మార్టిన్ లూథర్, ప్రతాప్, జాషువా, సుధాకర్, వెంకటరత్నం, ఆనందం పాల్గొన్నారు.

## ఏడు క్వింటాళ్ల బియ్యం పట్టివేత

డోర్నకల్, ఫిబ్రవరి 3: ఏడు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు డోర్నకల్ పోలీసులు శనివారం తెలిపారు. సీఐ ఉపేందర్‌రావు కథన ప్రకారం... ఆటోలో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్నారనే సమాచారం మేరకు మన్నెగూడెం గ్రామం అందనాలపాడు క్రాస్ రోడ్డు వద్ద ఎస్సై ఝాన్సీ సిబ్బందితో వెళ్లి పట్టుకున్నారు. ఆటోలో ఉన్న ఏడు క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అంగోత్ హరి, బానోత్ రవిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. బియ్యం విలువ సుమారు రూ.7వేలు ఉంటుందన్నారు.

## సమ్మెను జయప్రదం చేయాలి

గార్ల,ఫిబ్రవరి 3: దేశవ్యాప్త ఈ నెల 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో సీఐటీయూ నాయకులతో సమావేశం నిర్వహించారు. సీఐటీయూ నాయకులు అప్పిరెడ్డి పాల్గొన్నారు.

## 'జాతీయ స్థాయి అథ్లెటిక్స్'కు గణేశ్

గణేశ్

దంతాలపల్లి, ఫిబ్రవరి 3: మండల కేంద్రంలోని ఎంజేపీ గురుకుల పాఠశాల విద్యార్థి పీ గణేశ్ లాంగ్‌జంప్ అథ్లెటిక్స్‌లో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం వెంకటరమణ శనివారం తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొన్న గణేశ్ ఉత్తమ ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికయ్యారని, ఈ నెల 10 గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా గణేశ్, వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణను ఉపాధ్యాయులు అభినందించారు.

## ముదిరాజ్‌లకు వృత్తినైపుణ్య పరీక్ష

ఇనుగుర్తి, ఫిబ్రవరి 3: ముదిరాజ్ సంఘంలో నూతన సభ్యత్వం కోసం వృత్తి నైపుణ్య పరీక్షను శనివారం మండలంలోని గుండు చెరువులో నిర్వహించామని జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి తెలిపారు. ముదిరాజ్ సంఘంలో సభ్యత్వం కోసం వల విసరడం, ఈత కొట్టడం, వల అల్లుట, తెప్పమీద కచ్చు వల వేయడం పరీక్షలను దరఖాస్తు చేసుకున్న 62మందికి నిర్వహించామన్నారు. వారిలో 38 మంది అర్హత సాధించినట్లు తెలిపారు. మత్స్యశాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, మండల ఇన్‌చార్జి వేణు, సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

## మహాసభలను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 3 : ఖమ్మం జిల్లాలో ఈ నెల 11,12 తేదీల్లో జరిగే టీపీటీఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి చీకటి ఉపేందర్ కోరారు. శనివారం మండలంలోని వేంనూరు ప్రాథమికోన్నత పాఠశాలలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఉపేందర్, విద్యాసాగర్, ఉప్పలయ్య, శ్రీనివాస్, వీరన్న పాల్గొన్నారు.

## స్నేహితుడికి ఆర్థిక సాయం

కేసముద్రం, ఫిబ్రవరి 3 : కేసముద్రం స్టేషన్ కిష్టాపురం కాలనీకి చెందిన కొంగరి శ్రీనివాస్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న అతడి చిన్ననాటి స్నేహితులు, కేసముద్రం స్టేషన్ జడ్పీహెచ్ఎస్ 1993-94లో 10వ తరగతి చదివిన విద్యార్థులు రూ.28వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నల్ల టీ రవి, రామడుగు ధర్మచారి, కముటం స్వామి, ఎస్కే అఫ్జల్, కరుణాకర్, కట్కూరి శ్రీనివాస్, గోపి, రంగనాథ్, జగదీశ్, లింగమూర్తి, నీరజ, ప్రభురాణి పాల్గొన్నారు.

## తునికాకు బోనస్ చెల్లించాలి

గంగారం, ఫిబ్రవరి 3: తునికాకు బోనస్ తక్షణమే చెల్లించాలని కొడిశలమిట్ట గ్రామస్తులు ఫారెస్టు అధికారులను కోరారు. శనివారం మండలంలోని అటవీశాఖ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. 2016 నుంచి 2023 వరకు తునికాకు బోనస్‌ను గత ప్రభుత్వం విడుదల చేసి యూనిట్ల వారీగా కూలీలకు బ్యాంకు ఖాతాల్లో జమచేసిందన్నారు. కానీ ఎవరికీ బోనస్ రాలేదని, వెంటనే చెల్లించాలని ఫారెస్టు అధికారులను కోరారు.

## బాధిత కుటుంబానికి రెడ్యా పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

డోర్నకల్, ఫిబ్రవరి 3 : ముల్కలపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు సామినేని సతీశ్ తండ్రి సామినేని రామచంద్రయ్య (80) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, ఎంపీపీ బాలూనాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నున్న రమణ, జడ్పీటీసీ పొడిశెట్టి కమలారాణి, పీఏసీఎస్ చైర్మన్లు చేరెడ్డి భిక్షం రెడ్డి, కే సీతారాంరెడ్డి, నాయకులు వెంకటేశ్వర్లు, గొర్ల సత్తిరెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలిచిన వార్డు మెంబర్లు

వార్డు సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

గూడూరు, ఫిబ్రవరి 2 : బీఆర్ఎస్ వార్డు సభ్యులు ఆదర్శంగా నిలిచారని జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ కాసీం అన్నారు. శనివారం వార్డు మెంబర్లు మాలోత్ పద్మ, దోమ రాణిని బీఆర్ఎస్ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా కాసీం మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని, వార్డు మెంబర్లు సైతం నిస్వార్థంగా వాటిని ప్రజలకు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, మండల కో ఆప్షన్ సభ్యుడు రహీం, ఉపాధ్యక్షుడు కాల్సాని వేణుమాధవ్‌రెడ్డి, నాయకులు చీదురు వెంకన్న, కఠార్‌సింగ్, ఏదునూరి వెంకన్న, బోడ ఎల్లయ్య, రెడ్యా, రవీందర్, శ్రీనివాస్, వెంకన్న, రత్నం పాల్గొన్నారు.

## సేవకు పదవులు అవసరం లేదు

కురవి, ఫిబ్రవరి 3: మండలంలోని ఎలుకచెట్టు తండా, చీమల తండా గ్రామపంచాయతీల్లో ఇటీవల పదవీకాలం ముగిసిన సర్పంచులు, వార్డుసభ్యులను శనివారం ఎంపీపీ గుగులోత్ పద్మావతీరవినాయక్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించిన సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు తేజావత్ అమీరిబాయి, భూక్యా మంగీలాల్, స్పెషల్ అధికారి ఎఈఆర్‌డబ్ల్యూఎస్ ప్రీతి, నాయకులు, అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బేరువాడ సర్పంచ్‌కు సన్మానం

కేసముద్రం, ఫిబ్రవరి 3 : మండలంలోని బేరువాడ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య పదవీకాలం ముగియడంతో శనివారం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సన్మానించారు. గత ప్రభుత్వం చేపట్టిన 'మన ఊరు-మన బడి' ద్వారా పాఠశాలలో అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి సర్పంచ్ కృషి చేశాడని హెచ్ఎం జనార్దన్‌రెడ్డి తెలిపారు. కృష్ణ, రాజు, శ్రీనివాస్, వెంకన్న, శ్రీలత, శోభ, సంధ్య పాల్గొన్నారు.

## నందినికి అభినందన సభ

కురవి, ఫిబ్రవరి 3 : దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల జరిగిన గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొని వచ్చిన కురవి మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల విద్యార్థిని బీ నందనిని శనివారం పాఠశాల బృందం అభినందించింది. అంతకుముందుక ఆమెను గిరిజన సంక్షేమ శాఖ డీడీ ఎం ఎర్రయ్య, ఎటీడబ్ల్యూవో బీ సత్యవతి మహబూబాబాద్‌లోని డీడీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి 30 మంది విద్యార్థులు ఎంపిక కాగా, వారిలో నందిని ఉండడం మనకు గర్వకారణమన్నారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో నందినిని వి